
# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 512 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, మంగళవారం.11 .11.2025 పేజీలు : 6 వెల : రూ.4










# ఒక్కొక్కరుగా మనకు శాశ్వత వీడ్కోలు పలుకుతూ ఒక తరం కనుమరుగవుతోంది.



ఒక్కొక్కరుగా మనకు శాశ్వత వీడ్కోలు పలుకుతూ ఒక తరం కనుమరుగవుతోంది. అన్నం తినేముందు ఇతరుల ఆకలిని గుర్తించిన తరం. ఇరుకు ఇళ్లల్లో గొప్ప ప్రేమతో బ్రతికిన తరం. బాధ్యతల్ని ఎరిగిన తరం. 'నేను' అనకుండా 'మనం' అంటూ బతికిన తరం. డిగ్రీలు లేకున్నా, జీవితాన్ని చదివిన తరం. గడియారం లేకున్నా, సమయాన్ని సద్వినియోగం చేసుకున్న తరం. ఇంటర్నెట్ చూడకుండా జ్ఞానాన్ని నింపుకున్న తరం. కాలిక్యులేటర్ లేకున్నా లెక్కలు చేయగలిగిన తరం. మొబైల్ ఫోన్ లు లేకున్నా స్నేహ సంభాషణలకు లోటు లేని తరం. TV లు లేకున్నా వినోదంగా కాలం గడిపిన తరం. GPS లు లేకున్నా గమ్యం ఖచ్చితంగా చేరగలిగిన తరం. సాంకేతికత లేకున్నా సుఖసంతోషాలతో బతికిన తరం. ACలు, కూలర్లు లేకున్నా

ఆరుబయట హాయిగా నిద్రించిన తరం. మినరల్ వాటర్ కు బదులు చెరువు/బావి నీళ్లు తాగి ఆరోగ్యంగా బతికిన తరం. పిజ్జాలు, బర్గర్లు కాకుండా పీచు మిఠాయిలు, పేలాలు తిని ఆనందంగా బ్రతికిన తరం. రాత్రిళ్ళు ఇంటి అరుగులపై హాయిగా కబుర్లు చెప్పుకుంటూ ఆనందంగా బ్రతికిన తరం. ఆరో ఏడు వచ్చే వరకు పిల్లల బాల్యాన్ని ఆటపాటలతో నింపిన తరం. ఆ తర్వాత పైసా ఫీజు లేని సర్కారు బడుల్లో తెలుగు మీడియంలో పిల్లలను చదివించి – అటు తెలుగు లోనూ, ఇటు ఇంగ్లీష్ లోనూ పండితులు అయ్యేలా పిల్లలను తీర్చిదిద్దిన తరం. కిలోమీటర్ల దూరాన్ని సైతం అవలీలగా నడవగలిగిన తరం. క్రమశిక్షణ తప్పిన పిల్లవాడికి స్కూల్ లో టీచర్ నాలుగు దెబ్బలు వడ్డిస్తే – వాడికి మరో పది దెబ్బలు ఇంట్లో వడ్డించిన తరం. వీధి నాటకాలను, తోలు బొమ్మలాటలను, బుర్రకథలను ఆస్వాదించిన తరం. సెన్సార్ అవసరం లేని సందేశాత్మక నలుపు–తెలుపు సినిమాలు చూసిన తరం. ఇంటిముంగిటిని ముగ్గులతో అలంకరించిన తరం. పనిమనుషులతో, యోగాలతో, జిమ్ లతో పని లేకుండా, బండెడు చాకిరీ చేసుకుంటూ, చెమటను చిందించి వందేళ్లు బతికిన తరం. బంధాలకు, బంధుత్వాలకు విలువనిచ్చిన తరం. ఆస్తులకన్నా, ఆప్యాయతలకు, అనుబంధాలకు ప్రాముఖ్యతనిచ్చిన తరం. ఉమ్మడి కుటుంబాలుగా ఆనందంగా జీవించిన తరం. భేదాభిప్రాయాలున్నా అందర్నీ కలుపుకుని వెళ్ళగలిగిన తరం. వ్యాపారంలో కల్తీకి చోటివ్వని తరం. ఇతరుల మేలు కోరుకున్న తరం. నీతి నిజాయితీలతో మోసాలు చెయ్యకుండా బతికిన తరం. రాళ్లు తిన్నా అరిగించుకోగలిగిన తరం. కార్పొరేట్ హాస్పిటల్స్ లేకున్నా ఆరోగ్యంగా జీవించిన తరం. హార్ట్ ఎటాక్, క్యాన్సర్ ల గురించి తెలియని తరం. బీపీలు, షుగర్ లను దరిచేరనీయని తరం. లాంతర్లతో జీవితంలో వెలుగులు నింపుకున్న తరం. కష్టాల్ని ధైర్యంగా ఎదుర్కొన్న తరం. ఎంత ఉన్నా ఇంకా ఇంకా కావాలనే దురాశ లేకుండా ఆనందంగా జీవించిన తరం. ఆడంబరాలకు దూరంగా ఉన్న తరం. పోస్ట్ కార్డులపై సంభాషణలు జరిపిన తరం. త్యాగాలతో పిల్లల భవిష్యత్ కు పునాదులు వేసిన తరం. కులమతాలకు అతీతంగా సోదరభావంతో బతికిన తరం. అలాంటి తరంలోని అపురూపమైన వ్యక్తులు నేడు ఒక్కొక్కరుగా మనల్ని విడిచి వెళ్లిపోతున్నారు. వారిని కోల్పోతుంటే సర్వం కోల్పోతున్నట్టుగా అనిపిస్తుంది. వెళ్లిపోతున్న ఆ తరం వాళ్ల నుండి ఈ తరం ఏమీ నేర్చుకోకపోతే – భవిష్యత్తు అంధకారమే!

## రచయిత అందెశ్రీ మరణం పట్ల ఏపీ సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 10

అందెశ్రీ మరణం సాహితీ లోకానికి తీరని లోటు : సీఎం చంద్రబాబు


## విజయవాడ మాజీ మంత్రి జోగి రమేష్‌పై మరిన్ని కేసులు నమోదుకు రంగం సిద్ధం.



విజయవాడ నివాస్ న్యూస్ నవంబర్ 10

ఇప్పటికే నకిలీ మద్యం తయారీ కేసులో అరెస్టై నెల్లూరు జైలులో ఉన్న జోగి రమేష్. తాజాగా అగ్రిగోల్డ్ భూముల కొనుగోలులో అక్రమాలపైనా జోగిపై కేసు నమోదు చేయనున్న సీఐడీ.లి అగ్రిగోల్డ్ భూముల అమ్మకాల్లో జోగి రమేష్ పాత్ర ఉన్నట్లు గుర్తించిన సీఐడీ. మరోవైపు పెడనలోనూ భూముల క్రయవిక్రయాల్లో జోగి రమేష్‌పై పలు ఫిర్యాదులు.

## పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సంతాప ప్రకటన




హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 10

ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మృతిపట్ల మంత్రి డా. సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజా సాహిత్యానికి, స్వరాష్ట్ర ఉద్యమానికి అందెశ్రీ అందించిన స్ఫూర్తి, సేవలు అపూర్వమని ఆమె పేర్కొన్నారు. ఆయన అకాల మరణం సాహిత్య లోకానికే కాకుండా మొత్తం తెలంగాణ సమాజానికి తీరని లోటు అని తెలిపారు. స్వరాష్ట్ర సాధనలో ఆయన రచనలు, గీతాలు ప్రజల్లో చైతన్యం, ఉద్యమ స్ఫూర్తిని రగిలించాయని గుర్తుచేశారు. అందెశ్రీ రచించిన "జయ జయహే తెలంగాణ" గీతం రాష్ట్ర గీతంగా ప్రతి తెలంగాణ బిడ్డ గర్వంగా ఆలపిస్తోందని అన్నారు. తెలంగాణ ఉన్నంతవరకు అంది శ్రీ అందించిన చైతన్యం సజీవమని తెలిపారు. అందెశ్రీ కుటుంబ సభ్యులకు మంత్రి సీతక్క ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## జూబ్లీహిల్స్‌లో మంత్రులు అందుబాటులో ఉండాలి ముఖ్యమంత్రి రేవంత్



హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 10


హైదరాబాద్ రేపు సాయంత్రం 6 గంటల వరకు జూబ్లీహిల్స్‌లో మంత్రులు అందుబాటులో ఉండాలి.. డివిజన్ ఇంఛార్జ్‌లతో మంత్రులు అందుబాటులో ఉ ండాలి.. మంత్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించిన సీఎం రేవంత్ రెడ్డి

## ఏపీ కేబినెట్ సమావేశం ప్రారంభం



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 1 0


సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ 69 అంశాలపై చర్చించనున్న కేబినెట్ 14,15న విశాఖలో జరిగే పెట్టుబడుల సదస్సుపై చర్చ 12వ SIPBలో నిర్ణయం తీసుకున్న.. రూ.లక్ష కోట్లు పెట్టుబడులకు ఆమోదం తెలిపే అవకాశం మొంథా తుఫాన్ ప్రభావం, నష్టం అంచనాలతో పాటు.. కేంద్ర బృందం పర్యటనపై చర్చించనున్న కేబినెట్ ఎన్ ఎ బి ఎఫ్ ఐ డి నుంచి రూ.7,500 కోట్లు రుణం తీసుకునేందుకు.. సి ఆర్ డి ఏకు అనుమతి ఇవ్వనున్న ఏపీ కేబినెట్ కొత్త జిల్లాలు, రెవిన్యూడివిజన్ల ఏర్పాటుపై నిర్ణయం



# రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను


ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875








# ప్రముఖ కవి రచయిత అందెశ్రీ కన్నుమూత!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్10**

ప్రముఖ కవి రచయిత అందెశ్రీ కన్నుమూశారు. సోమవారం తెల్లవారు జామున హైదరాబాద్ లాలాగూడ లోని తన నివాసంలో ఆదివారం రాత్రి అస్వస్థతకు గురి కాగా దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటీన ఆయన్ను గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందు తూ ఆయన ఈరోజు ఉదయం 7:30 గంటలకు తుదిశ్వాస విడిచారు. అందెశ్రీ మరణంతో సాహితీ లోకం కన్నీటి సంద్రంలో మునిగిపోయింది.అందెశ్రీ 1961 జూలై 18న సిద్దిపేట జిల్లా రేబర్తిలో జన్మించారు. ఆయన అసలు పేరు అందె ఎల్లయ్య. గొర్రెల కాపరిగా జీవన ప్రస్థానం ప్రారంభించారు. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేశారు. అందెశ్రీ పాఠశాల చదువు లేకుండానే కవిగా రాణించారు. తెలంగాణ ఉద్యమంలో అందెశ్రీ కీలక పాత్ర పోషించారు. ఉద్యమ పాటలతో అందెశ్రీకి ప్రత్యేక గుర్తింపు లభించింది. అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ'ను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గీతంగా గుర్తించిన విషయం తెలిసిందే.అందెశ్రీకి ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు' అనే గీతంతో ఆయన మంచి పేరు తెచ్చుకున్నారు. కాకతీయ యూనివర్శిటీ నుంచి అందెశ్రీకి గౌరవ డాక్టరేట్ లభించింది. 2006లో గంగ సినిమాకు అందెశ్రీకి నంది పురస్కారం లభించింది. ఆయనకు ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రూ.కోటి పురస్కారం అందించింది.

# ఏపీలో నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా గ్రామ/వార్డు సచివాలయాల్లో “కౌశలం స్కిల్ టెస్ట్” ట్రయల్ రన్ ప్రారంభం!

## దీనికి అవసరమైన పరికరాల కిట్లు ఇప్పటికే అన్ని సచివాలయాలకు పంపిణీ అయ్యాయి.




**అమరావతి నివాస్ న్యూస్ నవంబర్ 10**

ఇప్పటికే ఏపీ కౌశలం పోర్టల్ లో రిజిస్టర్ చేసిన అభ్యర్థులు మాత్రమే. ఇంకా రిజిస్టర్ చేసుకోని వారికి కూడా అవకాశం ఉంది వెంటనే రిజిస్టర్ చేసుకోండి మరియు ఇంటి నుండే ఉద్యోగ అవకాశాలు పొందండి.

# ప్రజల భద్రతే ప్రథమ ధర్మం “ఎస్సై గండ్రాతి సతీష్”

- ఎవరికి హాని చేయని మహనీయుడు
- మానవత్వం, సేవాస్ఫూర్తి కలయికగా నిలిచిన పోలీస్ అధికారి
- పర్యావరణ పరిరక్షణకు అహర్నిశం కృషి
- యువతకు క్రీడల ద్వారా మార్గదర్శి
- రహదారుల గుంతలు పూడ్చిన మానవతా పోలీసులు
- అనాధలకు అండగా.., సేవలో మానవత్వం

మహబూబాబాద్/కురవి/నవంబర్09(నివాస్ న్యూస్): నిజాయితీ, క్రమశిక్షణ, మానవత్వం ఈ మూడు విలువలతో ప్రజల మనసుల్లో స్థానం సంపాదించిన అధికారి ఎవరైనా ఉన్నారంటే, ఆయన కురవి ఎస్సై గండ్రాతి సతీష్. విధుల్లో కఠినతతోపాటు హృదయంలో కరుణ కలగలిసి, అనాద వృద్ధుల నుండి యువత వరకు అందరి జీవితాల్లో వెలుగునింపుతున్నారు.

ప్రజలతో ఫ్రెండ్లీ పోలీస్‌గా పేరు తెచ్చుకున్న సతీష్

ప్రజలకు అండగా %-% పేదలకు ఆదారంగా.., ప్రజల సమస్యలను ప్రజల మధ్యే తెలుసుకునే స్వభావం, నిరుపేద కుటుంబాల పట్ల మమకారం ఆయనకు ప్రత్యేకతని తెచ్చింది. ఎవరికీ హాని చేయని స్వభావం, సేవాస్ఫూర్తి వల్ల ప్రజలు ఆయన్ని “ఆపద్బాంధవుడు”గా సంబోధిస్తున్నారు.

పర్యావరణ పరిరక్షణకు అహర్నిశం కృషి..,

కురవి పోలీస్ స్టేషన్‌నే ఆదర్శంగా మార్చిన అధికారి. ప్రతి వారం సిబ్బందితో కలిసి శ్రమదానం, పరిశుభ్రత నిర్వహణ, చెత్తరహిత వాతావరణం కల్పిస్తున్నారు. సొంత ఖర్చుతో స్టేషన్ ప్రహరీ గోడ, వాహనాల పార్కింగ్ నిర్మాణం చేశారు. చెట్ల పెంపకం, పక్షుల గూళ్లు, పక్షులకోసం నీటి పాత్రలు ఏర్పాటు.., మానవత్వానికి ఆయన చిహ్నం.

యువతకు క్రీడల ద్వారా మార్గదర్శి..,

క్రీడలే శక్తి, క్రీడలే స్ఫూర్తి! నినాదంతో యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచిస్తూ, క్రీడల్లో రాణించేందుకు ప్రోత్సహిస్తున్నారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ క్రీడల ప్రాముఖ్యత వివరించారు. యువత తమ ప్రతిభను క్రీడల ద్వారా పెంపొందించుకోవాలి. తల్లిదండ్రులు కూడా పూర్తి మద్దతు ఇవ్వాలని అవగాహన చేస్తున్నారు.

రహదారుల గుంతలు పూడ్చిన మానవతా పోలీసులు..,

ప్రజల భద్రతే ప్రథమ ధర్మం.., మండల పరిధిలో ప్రమాదకరంగా మారిన రహదారుల గుంతలను తన సొంత ఖర్చుతో పూడ్చి మరమత్తులు చేశారు. ప్రజలకు మద్యం సేవించి వాహనాలు నడపవద్దు, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దు అంటూ అవగాహన కల్పించారు. ఈ చర్యకు స్థానికులు అభినందనలు వెల్లువెత్తించారు.

అనాధలకు అండగా.., సేవలో మానవత్వం..,

బలపాల గ్రామానికి చెందిన వృద్ధురాలు సైదమ్మ జీవితంలో వెలుగునింపిన సతీష్ మానవత్వానికి నిలువెత్తు ఉదాహరణ. మహిళా సిబ్బందితో స్నానం చేయించి, కొత్త దుస్తులు వేయించి, భోజనం పెట్టించి, సురక్షిత ఆశ్రయం కల్పించారు. అదే విధంగా తట్టుపల్లి, అయ్యగారిపల్లి గ్రామాల్లో అదృశ్యమైన వృద్ధులను కుటుంబాలకు చేర్చారు. కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.



దాతృత్వం, సేవలో ముందుండే పోలీస్ అధికారి..,

దీపావళి వెలుగులు.., అనాధ పిల్లలతో సతీష్ ఆనందం పంచుకున్నారు. మహబూబాబాద్ అనాధ ఆశ్రమంలో పిల్లలతో పండుగ జరుపుకుని, బట్టలు, ఆహారం అందజేశారు. తన 10 ఏళ్ల పోలీస్ సేవకు గుర్తుగా, అన్నం ఫౌండేషన్కి రూ.10,000 విరాళం అందజేశారు. ఇల్లు లేని వృద్ధులకు సహాయం, పిల్లలకు ఉత్సాహం, ప్రతి అడుగులో మానవత్వం ఆయన నిర్వచనం.

శభాష్ పోలీస్ అంటూ అభినందనలు..,

ఇంటి రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఇనుప కంచె లో చిక్కుకుని ఓ అనాధ వృద్ధుడు నాలుగు రోజుల పాటు నరకయాతన అనుభవించాడు. చిక్కుకున్న విషయం ఎవరికీ తెలియక పోవడంతో ఆకలితో అల్లాడి పోయాడు. సమాచారం అందుకున్న ఎస్సై గండ్రాతి సతీష్ తొర్రూరులో విధుల నిర్వహణలో భాగంగా వృద్ధుడిని ఇనుప కంచె నుంచి వేరు చేసి సపర్యలు చేసి సురక్షితంగా వృద్ధాశ్రమానికి తరలించి మానవత్వం చాటుకున్నాడు. స్థానికులు శబాష్ పోలీస్ అంటూ అభినందనలు తెలిపారు.

సేవాస్ఫూర్తికి చిహ్నం ఎస్సై గండ్రాతి సతీష్..,

ప్రజల ప్రేమ, పోలీస్ శాఖ గౌరవం రెండింటినీ అందుకున్న నిజాయితీ అధికారి. తన సైలెంట్ సర్వీస్‌తో సతీష్ ఈరోజు ప్రేరణాత్మక పోలీస్ అధికారిగా పోలీస్ వ్యవస్థలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. విధులు నిర్వర్తించడం ఒక్కటే కాదు.., మానవత్వం చాటడం నిజమైన సేవ.” ఆపద్బాంధవుడికి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# చెరువుల్లోకి చేప పిల్లలు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 3,441 చెరువులు

## 6.22 కోట్ల చేప పిల్లలు వదిలేందుకు ఏర్పాట్లు

## రెండు, మూడు రోజుల్లో ప్రక్రియ పూర్తి




**కరీం నగర్ జిల్లా నివాస్ న్యూస్ నవంబర్10**

రాజన్నసిరిసిల్ల : రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు ఉపాధి కల్పించేందుకు చెరువుల్లోకి చేపల పిల్లలను వదిలేందుకు సిద్ధమైంది. ఈ వానాకాలం సమృద్ధిగా వర్షాలు పడటంతో ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు జలకళను సంతరించుకున్నాయి. దీంతో సర్కారు ఈ ఏడాది కాస్త లేటైనా చేప పిల్లల సరఫరాకు ఆన్లైన్ టెండర్ల ప్రక్రియను ముగించింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఫిష్ సీడ్స్ సరఫరా చేశారు. వాటిని రెండు, మూడు రోజుల్లో అన్ని చెరువుల్లోకి వదిలేందుకు మత్స్య శాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రారంభం

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 3,441 చెరువుల్లో 6.22 కోట్ల చేప పిల్లలను వదలనున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈ కార్యక్రమాన్ని రెండు రోజుల క్రితమే ప్రభుత్వ ఆది శ్రీనివాస్, ఇన్చార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ ప్రారంభించారు. వారు మల్కపేట రిజర్వాయర్ లో చేప పిల్లలను వదిలారు. ఈ జిల్లాలో 452 చెరువులు, 4 ప్రధాన ప్రాజెక్టులు ఉండగా.. 1.48 కోట్ల చేప పిల్లలను వదులుతారు.

ఇందులో మిడ్ మానేరు లో 28.68 లక్షలు, ఎగువ మానేరు లో 10.50 లక్షలు, మల్కపేట రిజర్వాయర్ లో 7.49 లక్షలు, అన్నపూర్ణ ప్రాజెక్టులో 13.69 లక్షలు, మిగతా వాటిని చెరువుల్లో వదలనున్నారు. జగిత్యాల జిల్లాలో 1,016 చెరువులు ఉండగా.. 1.14 కోట్లు, పెద్దపల్లి జిల్లాలో 957 చెరువుల్లో 1.59 కోట్లు, కరీంనగర్ జిల్లాలో 1,016 చెరువులలో 2.15 కోట్ల చేపల పిల్లలను వదిలేందుకు ప్రణాళికలు రూపొందించారు

రెండు రకాల చేప పిల్లలు

ఈసారి రెండు రకాల చేప పిల్లలను వదిలేందుకు మత్స్యశాఖ ఆఫీసర్లు ప్లాన్ చేశారు. ఏడాదంతా నీరు నిల్వ ఉండే చెరువుల్లో పెద్ద సైజు చేప పిల్లలు, సీజనల్ వర్షాలు వచ్చినప్పుడు

నిండే చెరువుల్లో చిన్న సైజు చేప పిల్లలను వదులుతారు. కట్ల(బొచ్చ), రోహు(తెల్ల రకం), శీలావతి, మోసు, కామన్ కార్ప్ తదితర చేపలను పెంచనున్నారు.

ఏర్పాట్లు పూర్తి చేశాం

అన్ని జిల్లాలకు చేప పిల్లలు సరఫరా అయ్యాయి. రాజన్న సిరిసిల్లలోని చెరువుల్లోకి వదిలేందుకు ఏర్పాట్లు పూర్తి చేశాం. రెండు, మూడు రోజుల్లో అన్ని ప్రాజెక్టులు, చెరువులు, కుంటల్లో చేప పిల్లలను వదులుతాం. – సౌజన్య, డీఎఫ్ వో, రాజన్నసిరిసిల్ల

# రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు కిన్నెరసాని గురుకుల విద్యార్థులు



**నివాస్ న్యూస్ పాల్వంచ, నవంబర్ 10:**

భద్రాద్రి కొత్తగూడెం,ఖమ్మం జిల్లాల స్థాయిలో నిర్వహించిన యోగా సెలక్షన్ పోటీలలో కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల (బాయ్స్), కు చెందిన విద్యార్థులు యు. పార్థు, ఎం. దిలీప్ ప్రతిభను ప్రదర్శించి అండర్–17 వయో విభాగంలో రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు అర్హత సాధించారు. ఈ విజయంపై పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.శ్యామ్ కుమార్,వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి తిరుపతి, పి.ఇ.టి రాకేష్, పి.డి నాగార్జున, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు. 13,14,15 తేదీలలో కరీంనగర్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో మెరుగైన ప్రతిభ కనబరచాలని, విజయం సాధించాలని వారు ఆకాంక్షించారు.

# ఏపీలో మరో ఘోర బస్సు ప్రమాదం!



**పల్నాడు జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 10**

ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం రెడ్డిగూడెం వద్ద సోమవారం ఉదయం మరో బస్సు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి బాపట్ల వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అదుపు తప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లి ఒరిగిపోయింది. రోడ్డు విస్తరణ పనులకు ఏర్పాటు చేసిన పైపులను తగిలి బస్సు ఆగిపోయింది. దీంతో అప్రమత్తమైన 30 మంది ప్రయాణికులు అత్యవసర ద్వారాల నుంచి బయటకు దూకేశారు. ఎవరికీ గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

# జపాన్ తీరంలో భారీ భూకంపం

టోక్యో, న్యూఢిల్లీ : జపాన్ తీరంలో ఆదివారం సాయంత్రం భారీ భూకంపం సంభవించింది. ఈ భారీ భూకంపం తరువాత కూడా వరస ప్రకంపనలు తీరాన్ని కుదిపేశాయి. దీంతో సునామీ హెచ్చరికల్ని జారీ చేశారు. జపాన్ వాతావరణ సంస్థ సమాచారం ప్రకారం ఆదివారం సాయంత్రం 5:12 గంటల ప్రాంతంలో ఉత్తర జపాన్‌లోని ఇవాటే ప్రిఫెక్చర్ తీరానికి సుమారు 70 కిలోమీటర్ల దూరంలో సముద్ర ఉపరితలం నుంచి 10 కిలోమీటర్లు లోతున ఈ భూకంపం సంభవించింది. దీని తీవ్రతను రిక్టార్‌పై 6.9గా గుర్తించారు. తరువాత కూడా వరుస ప్రకంపనలు వచ్చాయి. దీంతో జపాన్ పబ్లిక్ బ్రాడ్‌కాస్టర్ ఎన్‌హెచ్‌కె సునామీ హెచ్చరికలను జారీ చేసింది. జపాన్ ఉత్తర తీరంలో ఒక మీటర్ ఎత్తు వరకూ సునామీ వచ్చే అవకాశం ఉందని హెచ్చరించింది. సునామీ ప్రమాదం ఉన్నందున తీర ప్రాంతాలకు దూరంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ఇవాటే ప్రిఫెక్చర్‌లోని ఒఫునాటో నగరం, ఒమినాటో పోర్టు వద్ద దాదాపు 10 సెంటీమీటర్ల మేర సముద్రపు అలలు ఎగసిపడ్డాయని, సునామీని గురించామని ఎన్‌హెచ్‌కె తెలిపింది. జపాన్ రైల్వే సమాచారం ప్రకారం ఈ ప్రాంతంలో బుల్లెట్ రైళ్లు ఆలస్యంగా నడిచాయి. భూకంపాల కారణంగా విద్యుత్ కోతలు ఏర్పడ్డాయని క్యోడో న్యూస్ తెలిపింది. ఈ ప్రాంతంలో ఉన్న ఒనాగావా అణు విద్యుత్ కేంద్రంలో ఎలాంటి ప్రమాదం సంభవించలేదని వార్తా సంస్థలు తెలిపాయి. అమెరికా సునామీ హెచ్చరికల వ్యవస్థ సమాచారం ప్రకారం దీని కంటే ముందు జపాన్‌లోని అతిపెద్ద ద్వీపమైన హొన్షు తూర్పు తీరంలో 6.26 తీవ్రతతో భూకంపం సంభవించింది.

# ఇల్లందు మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన ఎమ్మెల్యే శ్రీ కోరం కనకయ్య ప్రెస్ మీట్

**ఇల్లందు నివాస్ న్యూస్ నవంబర్ 10**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులని రాజుగా చేయాలని ముఖ్య ఉద్దేశంతో రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం దృఢ సంకల్పంతో పనిచేస్తున్నారు..దానిలో భాగంగానే ఈ సంవత్సరం అకాల వర్షాలతో రైతుల యొక్క సమస్యలను దృష్టిలో ఉంచుకొని వారికి నష్టం జరగకూడదు అనే ఉద్దేశంతో యుద్ధ ప్రాతిపదికన మొక్కజొన్న వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి

మొక్కజొన్న క్వింటాకు 2400రూ"వరి క్వింటాకు 2389రూ"మద్దతు ధర నిర్ణయించి ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

కాని కమ్యూనిస్టు పార్టీకి చెందిన వారు దళారులతో కుమ్మక్కై సొంత ధర నిర్ణయిస్తూ మొక్కజొన్న క్వింటాకు 1950రూ"గా కేటాయించి కొనుగోలు చేస్తున్నట్లుగా వారే సొంతంగా రేట్లు ప్రకటించినట్లుగా ప్రతికలో ప్రచురితం అయింది,నా ద్రుష్టికి వచ్చింది వారి సొంతంగా ధర నిర్ణయించడానికి వారికి ఏమి హక్కు ఉంది, ప్రభుత్వం నిర్ణయించే ధర నిర్ణయించడానికి ప్రకటించడానికి వారు ఎవరు...ప్రభుత్వం నిర్ణయించే ధరలను దళారులతో మీరే కుమ్మక్కై ధర ప్రకటించడం, పేద రైతులకు నష్టం చేకూర్చే విధంగా వ్యవహరించడం మీ పార్టీ సిద్ధాంతమా, మీ నైజమా గతంలో సీజన్ ప్రారంభం కాక ముందే కొమరారంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాం ఏర్పాటు చేయాలని అధికారులకు నేను వినతి పత్రాలు అందచేసాను ఈ ఎడాది అధిక వర్షాలు దృష్ట్యా వ్యవసాయ మార్కెట్ ఇల్లందు లో అత్యవసరమైతే గౌడన్లలో సరుకును నిల్వ ఉంచేందుకు అవకాశం ఉంటుందని రైతులకు నష్టం కలగకుండా ఉంటుంది అని మార్కెట్లో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశాము

త్వరలో కొమరారం కుడా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తాం

మీ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి మరల కొమరాలలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని గొర్రెలకు బర్రెలకు వెళ్ళి వినతి పత్రాలను అందిస్తూ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారు. వారిని కమ్యూనిస్టు పార్టీ వారు అనాలా లేక ఏమి అనాలో అర్థం కావడం లేదు వారిలో వారికే నాలుగు వర్గాలు కమ్యూనిస్టు పార్టీ నాయకుడు మధుగారు ఇప్పటికైనా మీ పద్ధతి మార్చుకోవాలి మీరంటే ప్రజలలో గౌరవం ఉన్నది ఈ విధంగా దళారులతో కుమ్మక్కై రైతులకు నష్టం చేకూర్చే విధంగా ప్రవర్తిస్తే మీ మీద చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది మీరు ఇంకా అడవుల్లో లేరు ప్రజాస్వామ్యంలో ఉన్నారు, నాటి రోజుల్లో నేడు కూడా కొనసాగిస్తామంటే ఎవరు చూస్తూ ఊరుకోరు ఇప్పటికైనా మీ విహార శైలి పద్ధతి మార్చుకోవాలి ఇప్పటికే ఆ ప్రాంతాల్లో ఉన్న కొనుగోలుదారులందరికి మార్కెటింగ్ శాఖ ద్వారా నోటీసులు అందాయి 1950 రూపాయలకు ఎవరైనా కొనుగోలు చేస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుంది దళారులతో కుమ్మకైతే మీకు క్వింటాకు ఒక పది రూపాయలు దళారులు కమిషన్ ఇస్తారేమో కానీ మీ వలన వేలాది మంది పేద రైతులను



నష్టపోతారు ఈ విషయం పత్రికా సోదరులు రైతులందరికి చేరవేయాలిలిఇప్పటికైనా ఇప్పటికైనా కమ్యూనిస్టు పార్టీ వారు మీ పద్ధతి మార్చుకొని రైతులకు న్యాయం చేకూర్చే విధంగా ప్రజల కోసం కష్టపడే విధంగా పనిచేయాలి తప్ప మీ స్వలాభం కోసం కమిషన్ల కోసం దిగజారుడు రాజకీయాలకు పూనుకోవద్దు పాల్పడుద్దని ఈ సందర్భంగా తెలియజేస్తున్నారైతులందరూ ఇల్లందు మార్కెట్లో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రం వద్ద క్వింటాకు 2400 రుపాయల చొప్పున మీ మొక్కజొన్నలు అమ్ముకోవాలని సూచిస్తున్నానువ్యవసాయ శాఖ అధికారులకు ఇప్పటికే వారు ఎవరైనా ఎంతటి వారైనా రైతులకు నష్టం చేయాలని చూస్తే ఊరుకునేది లేదు ఉపేక్షించేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశాంఇల్లందు టేకులపల్లి బయ్యారం మండలాల్లో అధికంగా రైతులు మొక్కజొన్న సేద్యం చేస్తూ ఉంటారు వారికి ప్రభుత్వ పక్షాన ఈ ప్రాంత శాసన సభ్యునిగా రైతులందరికీ నష్టం జరగకుండా క్వింటాకు 2400 రూ" అందించేంతవరకు నిర్విరామంగా పనిచేస్తాం ఏ దళారి అయినా రైతులు వద్ద ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే తక్కువగా కొనుగోలు చేస్తే మా దృష్టికి తీసుకురండి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను

ఈ సమావేశంలో వారి వెంట ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మన్ బానోత్ రాంబాబు

ఇల్లందు సొసైటీ చైర్మన్ మెట్ల కృష్ణ, సొసైటీ డైరెక్టర్లు కిన్నెర నరసయ్య,రావుల రమేష్,బండారి శ్రీను స్థానిక వ్యవసాయ శాఖ ఏ.ఓ సతీష్,నాయకులు పూనెం సురేందర్ తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణలో త్వరలో టెట్ నోటిఫికేషన్?

**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 10**

తెలంగాణ రాష్ట్రంలో ఈ ఏడాదికి తొలి విడత టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ టెట్ 2025నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇక మలి విడత నోటిఫికేషన్‌పై కసరత్తు ప్రారంభమైంది. టెట్ నిర్వహించేందుకు అనుమతి కోరుతూ తాజా గా పాఠశాల విద్యాశాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ఏటా రెండుసార్లు టెట్ నిర్వహిస్తామని హామీ ఇచ్చిన రేవంత్ సర్కార్.. ఈ మేరకు ఈ ఏడాదికి రెండో సారి టెట్ నిర్వహిం చేందుకు సన్నాహాలు చేస్తుంది. 2025 సంవత్స రానికి సంబంధించి తొలి విడత టెట్ నోటిఫికేషన్ ఈ ఏడాది జూన్‌లో జారీ చేశారు. ఇప్పటికే పరీక్షలు పూర్తి చేయగా..జులై 22న ఫలితాలు కూడా వెల్లడించారు. ఇక జాబ్ క్యాలెండర్ ప్రకారం రెండో విడతకు నోటిఫికేషన్ నవంబర్‌లో ఇవ్వాల్సి ఉంది. మరోవైపు ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాల ల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు కూడా టెట్‌లో అర్హత సాధించాలని సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా వారంతా తమ ఉద్యోగాల్లో కొనసాగాలంటే టెట్ పాస్ కావాల్సి ఉంది. దీంతో నవంబర్‌లో విడుదల చేసే టెట్‌కు ప్రభుత్వం ముందుగా జీవోలో సవరణ చేసి నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉంది.తాజాగా విద్యాశాఖ పంపిన ప్రతిపాదనలపై ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందోనని ఉపాధ్యాయుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా టెట్ పాస్ కాని ఉపాధ్యా యులు సుమారు 45 వేల మంది వరకు ఉన్నట్లు పాఠశాల విద్యాశాఖ



గణాంకాలు తేల్చాయి. మరోవైపు విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా డిసెంబరు 12 వరకు సెల వులో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. దీంతో ఇన్‌ఛార్జి కార్యదర్శి గా ఉన్న శ్రీదేవసేన దీనిపై ఏ విధమైన నిర్ణయం తీసుకుంటారనేది వేచి చూడాలి. ఇదిలా ఉంటే టెట్‌పై రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘాలు అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నాయి. టెట్ నుంచి తమకు మినహా యింపు ఇవ్వాలని కోరుతు న్నాయి. ఏం జరుగుతుందో వేచి చూడాలి మరి.

# ఈనెల 19న మహిళా సంఘాలకు చీరలు పంపిణీ

**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్10**

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులకు శుభవార్త చెప్పింది, ఈనెల 19న మహిళలకు చీరలు పంపిణీ చెయ్యనున్నట్లు తెలిపింది, దసరా ముందు నుండి మహిళలకు చీరలను పంపిణీ చేస్తామని ప్రకటించిన సంగతి పాఠకులకు తెలిసిందే. దసరా పండుగ నుంచి ఈ చీరల పంపిణీపై అనేక వార్తలు వస్తున్నాయి. బతుకమ్మ పండుగకే చీరల పంపిణీ చేస్తామని ప్రకటించారు. అయితే అప్పుడు కేవలం కొన్ని ప్రాంతాల్లోనే ఈ చీరలను పంపిణీ చేశారు. చాలా మందికి చీరలు పంపిణీ చేయలేదు. ఈక్రమంలో మంత్రి సీతక్కతో సహా పలువురు అధికారులు కూడా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీపై అనేక పర్యాయాలు ప్రకటన చేశారు. ఈక్రమంలో తాజాగా రాజన్న సిరిసిల్లా జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్ ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీపై కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులందరికీ పంపిణీ చేసేందుకు ఇందిరా మహిళా శక్తి చీరలు సిద్ధమవుతున్నాయని ఆమె ప్రకటించారు. మాజీ ప్రధాని



ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఈ నెల 19న 65 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులకు చీరల పంపిణీకి రంగం సిద్ధమై నట్లు ఆమె తెలిపింది.. ఇప్పటికే 4.10 కోట్ల మీటర్ల సేకరణ జరిగిందని వారంలో ఉత్పత్తి పూర్తవుతుందని జిల్లా అధికారులు తెలిపారు.

# పోర్న్ నిషేధిస్తే నేపాల్ మాదిరి ఉద్యమం రావచ్చు సుప్రీం కోర్టు.

**దినదినాభివృద్ధి చెందుతున్న మన దేశ న్యా?యవ్యవస్థ !!**

**భారత దేశం రానున్న కాలంలో మరో అమెరికా**

**రాజ్యాంగం ప్రకారం మరియు మన దేశ చట్టాల ప్రకారం మన కోర్టులు(శిఖరాలు) ఇచ్చిన కొన్ని ఆణిముత్యాల్లాంటి తీర్పులు**

**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 10**

అక్రమ సంబంధాలు నేరం కాదు.
సహజీవనం నేరం కాదు.
పెళ్ళికి ముందు శృంగారం నేరం కాదు.
స్వలింగ సంపర్కం నేరం కాదు.
స్వచ్ఛంద వ్యభిచారం నేరం కాదు.
భావప్రకటనా స్వేచ్ఛతో కించపరచడం నేరం కాదు.
జాతీయగీతం పాడేటప్పుడు నిలబడకపోవడం నేరం కాదు.
అవినీతి పరులు ఎన్నికలలో పోటీ చెయ్యడం నేరం కాదు.
వ్యభిచార గృహానికి వెళ్లిన విటుణ్ని విచారించకూడదు.
సెక్స్ వర్కర్స్ ని అరెస్ట్ చెయ్యకూడదు.
డ్యాన్స్ బార్లకు అనుమతి.
ప్రేమికులు వేర్వేరు మతాలకు చెందినంత మాత్రాన లవ్ జిహాద్ గా చూడలేం బాంబే హైకోర్టు.
వివాహేతర సంబంధాల సంతానానికీ తల్లిదండ్రుల ఆస్తిలో హక్కు.
ఇంట్లో గోడకు ఏసు క్రీస్తు పటం ఉన్నంత మాత్రాన ఆ ఇంటివాళ్ళు క్రైస్తవులనడానికి వీలు లేదు "!
ప్రేమ పెళ్లిళ్లకు అడ్డు చెప్పే అధికారం పేరెంట్స్ కు లేదుఢిల్లీ హైకోర్ట్".
డార్లింగ్ అని పిలిచినా లైంగిక వేధింపే"
దావుద్ తో సంబంధం ఉన్నోళ్లంతా ఉగ్రవాదులు కాదు.
600 గ్రాముల గంజాయి స్వల్పమే.
ఒక మేజర్ హిందూ స్త్రీ తనకు నచ్చిన మతం మారవచ్చు కానీ సన్యాసిని గా మారకూడదు.
ఒక మహిళ పురుషుడితో హోటల్ రూంకో ఓయో రూంకో వెళ్లినంత మాత్రాన ఆమె శృంగారానికి అంగీకరించినట్లు కాదు - బాంబే హై కోర్ట్.
భార్య వేరొకరితో కన్న బిడ్డకూ భర్తే తండ్రి.
భార్య మరో వ్యక్తిని ప్రేమించడం అక్రమ సంబంధం కాదు.
బాధితురాలైన మహిళ వక్షోజాలు(రొమ్ములు) పట్టుకోవడం, ఆమె పైజామా (లంగ) బొందు విప్పడం అత్యాచారయత్నం కిందకి రాదు -అలహాబాద్ హైకోర్టు.



వివాహేతర శృంగారం నేరం కాదు.
భార్యకు ప్రియుడితో హోటల్ లో ఉండే హక్కు ఉంది.
ఆట విడుపుగా పేకాట తప్పు కాదు - సుప్రీం కోర్టు
పాకిస్తాన్ ని సమర్థిచడం క్రిమినల్ నేరం ఏమీ కాదు.
అసభ్య పదజాలంతో సందేశాలు పంపడం వేధింపులు కిందకి రావు- కర్ణాటక హైకోర్ట్
ఇస్లాం ప్రకారం మైనర్ ని పెళ్లిచేసుకోవచ్చు.
వివాహిత మహిళ ఎవ్వరి ద్వారా గర్భం దాల్చినా ఆమె భర్తే బిడ్డకు తండ్రి.
మహిళను చెయ్యి పట్టి లాగడం నేరమేమి కాదు - మద్రాస్ హైకోర్టు
మైనర్ల పై గ్యాంగ్ రేప్ కేసుల్లోని దోషులు... శిక్షల్లో ఉపశమనం కోరవచ్చు: సుప్రీం కోర్టు
ముస్లిం పురుషుడు అందరినీ సమానం గా చూసుకుంటే బహుళ భార్యలు కలిగి ఉండవచ్చుఅలహాబాద్ హైకోర్ట్.
ఇస్లాం ప్రకారం నిఖా జరిగితే.. మైనర్ బాలికతో చేసే శృంగారం రేపు కాదు. -అలహాబాద్ హైకోర్ట్
ఇప్పుడు తాజాగా.
పోర్న్ నిషేధిస్తే నేపాల్ మాదిరి ఉద్యమం రావచ్చు:సుప్రీం కోర్టు

# రేపే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు పోలింగ్!

## జూబ్లీహిల్స్‌లో జెండా పాతేది ఎవరు..?

**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 10**

తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆసక్తి ఎదురుచూస్తున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు రంగం సిద్ధమైంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగే ఉప ఎన్నికకు దాదాపు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యా యి,ఈరోజు ఉదయం కోట్ల విజయ భాస్కర్ రెడ్డి, బొటానికల్ గార్డెన్ లో ఎన్నికల సామాగ్రిని పోలింగ్ సిబ్బందికి అప్పగించారు. ఈ పోలింగ్ మంగళవారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. గత ఎన్నికలతో పోలిస్తే గంట సమయం అదనంగా ఉంది. నియోజకవర్గ పరిధిలో మొత్తం 4 లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారు. 139 ప్రాంతాల్లో 407 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ముగ్గురు ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు 58మంది బరిలో ఉన్నారు. బీఆర్?ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ హఠాన్మరణంతో ఖాళీ అయిన స్థానం భర్తీ కోసం నిర్వహిస్తున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు సర్వం సిద్ధమైంది.

జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ ఆధ్వర్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు జరుగుతున్నా యి. ఉప ఎన్నికలో 4లక్షల 1వెయ్యి 365 మంది ఓట ర్లు అర్హులుగా ఉన్నారు. వారిలో 2లక్షల 8వేల 561 మంది పురుషులు, 1లక్ష 92వేల 779మంది మహిళలు, 25మంది ఇతరులు ఉన్నారు.

నియోజకవర్గంలో 18మంది సర్వీసు ఓటర్లు, 123 మంది విదేశీ ఓటర్లు ఉన్నారు. మొత్తం 1,908 మంది ఓటర్లు




వికలాంగులు, 6,859 మంది 18 నుండి 19 సంవత్సరాల వయస్సు గల మొదటిసారి ఓటర్లు ఉన్నారు. 85ఏళ్లు పైబడిన వారు సీనియర్ పౌరుల సంఖ్య 2,134మంది ఉన్నారు. 139 భవనాలలో 407 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.

ఒక్కో స్టేషన్‌కు 986 ఓటర్లు ఉన్నారు. అత్యధిక సంఖ్యలో ఓటర్లు పోలింగ్ స్టేషన్ నెంబర్ 9లో 1,233 మంది ఉండగా... అత్యల్పంగా పోలింగ్ స్టేషన్ నెంబర్ 263లో 540మంది ఉన్నారు. 11 పోలింగ్ కేంద్రాల్లో 1,200 కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉన్నారు.

# జాతీయ రహదారులపై జరిగిన రోడ్డు ప్రమాదాలపై సుప్రీంకోర్టు సమోటోగా విచారణ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 10**

రాజస్థాన్, తెలంగాణలో జరిగిన ప్రమాదాలపై నివేదిక ఇవ్వాలని NHIA, కేంద్ర రావాణా శాఖకు ఆదేశం.. జాతీయ రహదారులపై అనుమతి లేకుండా ఎన్ని దాబాలు ఉన్నాయో సర్వే చేయాలి.. హైవేల కండిషన్‌పై నివేదిక ఇవ్వాలి.. మెయింటెనెన్స్ సమయంలో కాంట్రాక్టర్లు తగిన ప్రమాణాలు పాటించారో లేదో వెల్లడించాలన్న సుప్రీంకోర్టు

# నగరంలోని చైతన్య పాఠశాలలో 9 తరగతి చదువుతున్న విద్యార్థిని అనుమానాస్పద మృతి.



**కడప జిల్లా నివాస్ న్యూస్ నవంబర్10**

అనారోగ్యంగా ఉందని రిమ్స్ కు తరలించిన పాఠశాల యాజమాన్యం. అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించిన వైద్యులు. హాస్టల్ గదిలో ఉరి వేసుకొని మృతి చెందినట్లు సమాచారం. విద్యార్థిని మృతిని గోప్యంగా ఉంచిన పాఠశాల యాజమాన్యం. విద్యార్థిని మృతిపై అనుమానాలు.. విద్యార్థిని మృతిపై విచారిస్తున్న సికె దిన్నె పోలీసులు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# నేటి నుండి గ్రూప్-3 అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన!

హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 10తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ టీజీపీఎస్సీ గ్రూప్-3 పోస్టుల భర్తీకి సంబంధించి కీలక ప్రకటన విడుదల చేసింది. గ్రూప్-3 మెరిట్ జాబితాలో స్థానం సంపాదించిన అభ్యర్థులకు ఇవాళ సోమవారం నుండి అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ వెరిఫికేషన్ నవంబర్ 26వ తేదీ వరకు కొనసాగనుంది. గ్రూప్-3 పోస్టులకు ఎంపి కైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం హైదరాబాద్‌లోని నాంపల్లిలో గల తెలుగు విశ్వవిద్యాల యం ప్రాంగ ణంలో జరుగుతుందని టీజీపీఎస్సీ స్పష్టం చేసింది. వెరిఫికేషన్‌కు హాజరయ్యే అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తప్పనిసరిగా తీసుకురావాలి. అసలు సర్టిఫికెట్‌లతో పాటు, రెండు సెట్ల జిరాక్స్ కాపీలను కూడా వెంట



తీసుకురావాలని కమిషన్ సూచించింది. వెరిఫికేషన్ ప్రక్రియకు సంబంధించిన సమగ్ర వివరాల కోసం అభ్యర్థులు కమిషన్ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని TGPSC సూచించింది.ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 1,388 గ్రూప్-3 పోస్టులను భర్తీ చేయనున్నారు.

# హత్యకు దారితీసిన అక్రమ సంబంధం

**మేడ్చల్ జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 10**

మేడ్చల్ జిల్లా,కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ బహదూర్ పల్లి గ్రీన్ హిల్స్ కాలనీలో వివాహేతర సంబంధం హత్యకు దారి తీసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... సూరారం కాలనీ,రాజీవ్ గృహకల్ప కు చెందిన సున్నపోల్ల రమేష్ (35)కి మెదక్ జిల్లా, కౌడిపల్లి మండలం, తిమ్మాపూర్ గ్రామానికి చెందిన చిట్కూల బలరాం – మల్లమ్మ కూతురు స్వాతి(28) తో గత 15 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు సాత్విక్(12),వర్షిత్ (9). గత ఐదు సంవత్సరాల క్రితం స్వాతి తన అత్తతో గొడవపడి భర్త పిల్లలతో కలిసి గ్రీన్ హిల్స్ లోని ఓ అపార్ట్మెంట్లో అద్దెకు ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు.



అపార్ట్మెంట్ యజమాని అయిన బోయ కిషన్ (43) ఎల్లమ్మ బండ నివాసి. తన ఆర్థిక, రాజకీయ పలుకుబడితో రౌడీ షీటర్ గా చలామణి అవుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ కోట్లల్లో ఆస్తులు సంపాదించి సుఖ భోగాలకు అలవాటు పడ్డాడు. అందులో భాగంగా గ్రీన్ హిల్స్ కాలనీలోని తన అపార్ట్మెంట్లో అద్దెకు నివాసం ఉంటున్న స్వాతి పై తన కన్ను పడింది. ఎలాగైనా స్వాతిని లోబర్చుకొని అనుభవించాలని ప్లాన్ వేశాడు. స్వాతి కుటుంబం యొక్క ఆర్థిక బలహీనతలను ఆసరాగా చేసుకొని స్వాతికి మాయమాటలు చెప్పి డబ్బు ఆశచూపి లొంగదీసుకున్నాడు.

ఆలా గత సంవత్సర కాలంగా స్వాతి తో బోయ కిషన్ అక్రమ సంబంధాన్ని కొనసాగిస్తున్నాడు. అనుమానం వచ్చిన స్వాతి భర్త రమేష్ మొదట్లో పలు మార్లు తన భార్యను మందలించాడు. ఐనా తీరుమర్చుకోని స్వాతి తన తల్లి మల్లమ్మ, ప్రియుడు కిషన్ తో కలిసి తమ అక్రమ సంబంధానికి అడ్డుపడుతున్న రమేష్ ని అడ్డు తొలగించుకోలని భావించారు. పథకం ప్రకారం రమేష్ పై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించారు. గత సంవత్సర కాలంనుండి స్వాతి తన భర్త రమేష్ ను వదిలేసి తన పిల్లలతో ఒంటరిగా బోయ కిషన్ అపార్ట్మెంట్ లోనే నివాసముంటూ తన అక్రమ సంబంధాన్ని కొనసాగిస్తుంది.

నాటినుండి కిషన్,స్వాతి లు ఇద్దరు స్వంత భార్య భర్తల్లా వ్యవహరిస్తూ సినిమాలు, షికార్లు, యాత్రలు తిరుగుతూ అడ్డూ అదుపు లేకుండా వారి అక్రమ సంబంధాన్ని కొనసాగించారు. తన భర్తను సైతం వదులుకొని తనతోనే సహజీవనం కొనసాగిస్తున్నందుకు అప్పటికే పెళ్ళై భార్య పిల్లలు ఉన్న కిషన్ తో తనను రెండవ పెళ్లి చేసుకోవాలనీ స్వాతి ఒత్తిడి చేసింది. కిషన్ అపార్ట్మెంట్లో అద్దెకుంటున్నవారినుండి స్వాతి అద్దెలు వసూలు చేస్తూ తనే వాడుకునేది. అంతటితో ఆగకుండా తను ఉంటున్న అపార్ట్మెంట్ ను తనపేరున రాసి ఇవ్వాలని కిషన్ తో పట్టుబట్టింది. ఈ వ్యవహారమంతా బోయ కిషన్ కుటుంబ సభ్యులు తెలిసింది. అప్పటినుండి వారిమధ్య గొడవలు మొదలయ్యాయి. గత పది రోజుల క్రితం కిషన్ కుటుంబ సభ్యులు స్వాతి ఉంటున్న నివాసనికి వచ్చి అక్రమ సంబంధాన్ని మానుకోవాలని లేదంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించి వెళ్లినట్లు సమాచారం. ఐనా తీరు మార్చుకోకపోవడంతో ఎలాగైనా స్వాతిని అడ్డు తొలగించుకోవాలని బోయ కిషన్ కుటుంబ సభ్యులు భావించారు.

బౌరంపేట్ కే ఎల్ హెచ్ యూనివర్సిటీ సమీపంలో ఫుడ్ కోర్ట్ నిర్వహిస్తున్న బోయ కిషన్ అల్లుడు బోయ రాజేష్ (26) తన మామ ఐన కిషన్ రియల్ ఎస్టేట్ ఆఫీస్ లో పనిచేస్తున్న నడిందొడ్డి వంశీ (24) తో కలిసి స్వాతి హత్యకు కుట్ర పన్నారు. అందులో భాగంగా శనివారం తెల్లవారుజామున సుమారు 5 గంటల సమయంలో బోయ రాజేష్,కిందొడ్డి వంశీ లు కలిసి గ్రీన్ హిల్స్ కాలనీ లోని అపార్ట్మెంట్ లో నివాసముంటున్న స్వాతి ని పసి వయసు ఉన్న తన కొడుకు కళ్ళముందే అతి కిరాతకంగా గొంతు కోసి హత్య చేశారు. దృశ్యాలు అక్కడున్న సీ సీ కెమెరాలో రికార్డ్ అయ్యాయని తెలిపారు. తరువాత పోలీసుల ఎదుట నిందితుడు బోయ రాజేష్ లొంగిపోయాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి స్వాతి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

అనంతరం పరారీలో ఉన్న నడిందొడ్డి వంశీ, బోయ కిషన్ లను అరెస్ట్ చేసి వారినుండి మూడు సెల్ ఫోన్లు,హత్య కు ఉపయోగించిన ఒక కత్తిని స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం దుండిగల్ పోలీస్ స్టేషన్లో మేడ్చల్ డివిజన్ ఏసీపీ సిహెచ్.శంకర్ రెడ్డి దుందిగల్ సిఐ పి.సతీష్,డిఐ ఎం.బాల్ రెడ్డి, ఎస్ ఐ యం.రామ్ మోహన్ రెడ్డి, డబ్ల్యూఎస్ఐ టి. సరళ, హెచ్ సి ప్రభాకర్ రెడ్డి, పిసి వి.రాజు,గణేష్ కుమార్, రమేష్ ల ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మొత్తం ముగ్గురిని బోయ రాజేష్(26)ను ఏ1 గా, నడిందొడ్డి వంశీ(24) ను ఏ2 గా, బోయ కిషన్ (43) ను ఏ3 గా ఛార్జ్ షీట్ లో చేర్చి కేసు నమోదు చేసి కేసుకు సంబందించిన వివరాలు వెల్లడించారు.


# కుంకుమను ఎలా తయారు చేస్తారు?

**హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ నవంబర్ 10**

కుంకుమ పువ్వు నుండి కుంకుమ తీస్తారని చాలా మంది అనుకుంటారు. కానీ, కుంకుమ కుంకుమపువ్వు ఒకటికావు .

కుంకుమపువ్వు ఒక సుగంధద్రవ్యము . కుంకుమ... బొట్టుపెట్టుకోవడానికి వాడే రంగు పదార్థము .

స్వచ్ఛమైన కుంకుమను తయారుచేయడానికి పసుపు, పటిక మరియు నిమ్మరసం వాడతారు.



ఆ కుంకుమ తయారి గురించ

కావలిసిన వస్తువులు

10 కిలోలు , పసుపుకొమ్ములు ,

1 కిలో పటిక ,

1 కిలో ఎలిగారం ,

400 నిమ్మకాయలు ,

1/2 కిలో నువ్వుల నూనె .

ముందుగా నిమ్మకాయల రసము తీసుకొని , ప్లాస్టిక్ బకెట్ లో పోసుకోవాలి .

పటిక , ఎలిగారం ను కచ్చాపచ్చాగా దంచి , ఆ రసములో ,కరిగి పోయేటట్లుగా కలపాలి . తరువాత పసుపు కొమ్ములు వేసి బాగాకలిపి ఒక రోజు వుంచాలి .

మరునాడు వాటిని , ఇంకో ప్లాస్టిక్ బకెట్లోకి పూర్తిగా వంచేయాలి . ఆ విధముగా , నిమ్మరసము , పసుపు కొమ్ములకు పూర్తిగా పట్టేవరకు ,ప్రతిరోజూ ఒక బకెట్ లో నుండి , ఇంకో బకెట్ లో కి గుమ్మరించాలి

ఇలా మార్చటము వలన పసుపు కొమ్ములకు నిమ్మరసము చక్కగా అంటుతుందన్నమాట. పసుపుకొమ్ములకు నిమ్మరసము పూర్తిగా పట్టిన తరువాత , అంటే....... ,ఈ సారి బకెట్ వంచుతే ,ఒక్క చుక్క కూడ నిమ్మరసము , పడకూడదన్నమాట , ఎవరూ తిరగని చోట , దుమ్మూ ధూళీ పడని చోట , నీడలో నేల శుభ్రముగా తుడిచి , చాప వేసి , దానిమీద , శుభ్రమైన బట్టను పరిచి , ఈ పసుపు కొమ్ములను ఎండపెట్టాలి . నీడలోనే సుమా !

అవి పూర్తిగా ఎండిన తరువాత , రోటిలో వేసి దంచాలి . ఆ పొడిని , తెల్లటి , పలచటి బట్టలో వేసి , జల్లించాలి . తరువాత ఆ పొడిలో కొద్ది కొద్దిగా నూనె వేస్తూ కలపాలి .

నూనె తో కలపటము వలన , కుంకుమ నుదుటి మీద నిలుస్తుంది . లేకపోతే పెట్టుకోగానే రాలిపోతుంది . సరిపడా నూనె కలిపాక , సువాసన కొరకు ,కొద్దిగా రోజ్ వాటర్ కాని , ఉడుకులోన్ కాని కలపాలి . ఈ కుంకుమ మంచి ఎరుపురంగు లో వుంటుంది . ( సింధూరం రంగు కాదు , ఎరుపు ) .

ఎవరైనా ప్రయత్నము చేయాలంటే 100 గ్రాముల పసుపు కొమ్ములతో , మిగితావి ఆ కొలతకు సరిపడా తీసుకొని చేసుకోవచ్చు. పటిక , ఎలిగారము , కిరాణాదుకాణాలలో దొరుకుతాయి . చక్కని సువాసన తో ఈ కుంకుమ చాలా బాగుంటుంది .

పసుపు కొమ్ములలో , కుంకుమ రాళ్ళు వేసి , దంచి , తెల్లనిబట్టతో జల్లించి , నూనె కలుపుకొని , తోపురంగు కుంకుమ ( మెరూన్ కలర్ ) తయారు చేసుకోవచ్చు .

కుంకుమరాళ్ళు , పటికలాగా వుంటాయి . తొందరగానే నలుగుతాయి .కుంకుమ రాళ్ళు కూడా కిరాణా దుకాణాలలో దొరుకుతాయి . బజారులో దొరికే కుంకుమ ఇదే.

# విలేకరుల వేషంలో మాఫియా మధ్యవర్తులు
# అశ్వరావుపేట, దమ్మపేటల్లో పెరుగుతున్న ఇసుక దందా

**అశ్వరావు పేట నివాస్ న్యూస్**

నవంబర్ 10 ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చి, అధికారులను అప్రమత్తం చేసే పాత్రను పోషించాల్సిన పత్రికా విలేకరులలో కొందరు ప్రస్తుతం అక్రమ వ్యాపారాలకు అడ్డుగోడలుగా మారుతున్న తీరుపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. సమాచార హక్కును ఆయుధంగా ఉపయోగించి, నైతిక విలువలను పక్కన పెట్టి ఇసుక మాఫియా, మట్టి దందా, కలప అక్రమ రవాణాలలో ఈ “మధ్యవర్తి విలేకరులు” ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లు స్థానిక వర్గాల ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అశ్వరావు పేట, దమ్మపేట మండల పరిధిలో గత కొద్ది నెలలుగా ఇసుక అక్రమ రవాణా క్రమంగా పుంజుకుంటోంది. ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల నుంచి రాత్రి వేళల్లో లారీల ద్వారా ఇసుకను తెలంగాణ ప్రాంతాలకు తరలించే దందాలో కొంతమంది విలేకరులు కీలకంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. రహస్య సమాచారాన్ని ఇచ్చే బదులుగా వారు లారీదారుల వద్ద నుంచి పెద్ద మొత్తంలో వసూళ్లు చేస్తూ, పోలీసులు, రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవకుండా




ఒత్తిడి తెస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ దందాలో విలేకరులు కేవలం సమాచార మధ్యవర్తులుగానే కాకుండా, నేరుగా ఒప్పందాలకు దారితీయడం, ఇసుక స్టాక్ పాయింట్లు మార్పిడి జరగే ప్రాంతాలను నిర్దేశించడం, రవాణా మార్గాలను కప్పిపుచ్చడం వంటి పనుల్లోనూ పాల్గొంటున్నట్లు సమాచారం. ప్రజా ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత కలిగిన మీడియా రంగం ఇలా దందాలకు వేదిక కావడం ప్రజాస్వామ్యానికి మచ్చగా మారింది. స్థానిక ప్రజలు అధికారులను కోరుతున్నారు ఈ అక్రమ ఇసుక రవాణాలో విలేకరుల ప్రమేయంపై సమగ్ర విచారణ జరపాలని, నిజమైన జర్నలిజానికి మచ్చ తెచ్చే వ్యక్తులను గుర్తించి లైసెన్సులు రద్దు చేయాలని. అలాగే మీడియా సంస్థలు తమ ప్రతినిధుల చర్యలను పర్యవేక్షించి, అక్రమ వ్యవహారాల్లో పాల్గొనేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల గొంతుకగా ఉండాల్సిన విలేకరులు, దందాదారుల సహచరులుగా మారితే సమాజం నమ్మకం కోల్పోతుంది. అశ్వరావుపేట, దమ్మపేటల్లో జరుగుతున్న ఈ దందా పరిస్థితి మీడియా విశ్వసనీయతపై పెద్ద ప్రశ్నార్థకంగా మారింది.

# జాతరకు వెళ్లేందుకు 100రూపాయలు ఇవ్వలేదని ఉరేసుకొని బాలుడు మృతి.



**మహబూబ్ నగర్ జిల్లా నివాస్ న్యూస్ నవంబర్10**

హన్వాడ మండలం సల్లోనిపల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. విజయ్ (7వ తరగతి) కార్తీక పౌర్ణమి రోజున స్నేహితులతో కలిసి కురుమూర్తి జాతరకు వెళ్లాలనుకున్నాడు. ఇందు కోసం తండ్రి శ్రీనివాసులును రూ.100 అడిగాడు. కానీ పనులు ఉన్నాయని నిరాకరించడంతో విజయ్ మనస్థాపం చెందాడు. తల్లి ప్రభావతి సర్దిచెప్పి డబ్బులు ఇప్పించినా.. అప్పటికే స్నేహితులు వెళ్లిపోయారు. దీంతో విజయ్ బాధతో పొలానికి వెళ్లి, అక్కడే చెట్టుకు ఉరి వేసుకొని చనిపోయాడు.

# ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు సబ్సిడీ.. గైడ్లైన్స్ ఇవే



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 10**

దేశంలో రూ.2000 కోట్లతో 72,300 పబ్లిక్ EV ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు కేంద్రం గైడ్లైన్స్ రిలీజ్ చేసింది. PM E-Drive స్కీం కింద ప్రభుత్వ ఆఫీస్లలు, ఆస్పత్రులు, విద్యా సంస్థల్లో ఏర్పాటుకు 100%, రైల్వే స్టేషన్స్, ఎయిర్పోర్ట్స్, బస్ డిపోలు, టోల్ ప్లాజాలు, ఇతర పబ్లిక్ ప్రాంతాల్లో ఏర్పాటుకు 80% సబ్సిడీ ఇవ్వనుంది. ప్రభుత్వ ఏజెన్సీలు, పబ్లిక్ సెక్టార్ ఎంటర్ప్రైజెస్ ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపింది.

# అందెశ్రీ మరణం సాహితీ లోకానికి తీరని లోటు.

**తెలుగు.ఉపన్యాసకులు,సామాజిక వేత్త బిజ్వార్ మహేష్ గౌడ్.**



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.ప్రముఖ కవి తెలంగాణకు రాష్ట్ర గీతాన్ని అందించిన డాక్టర్ అందెశ్రీ మరణం తెలుగు సాహితీ లోకానికి తీరని లోటని తెలుగు ఉపన్యాసకులు,సామాజికవేత్త బిజ్వార్ మహేష్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మాయమై పోతున్నడమ్మా మనిషన్నవాడు అనే పాటతో పాటు ఎన్నో ఉద్యమ గీతాలను రాశాడని,రాష్ట్ర సాధనలో కవిగా తన పాటల సాహిత్యంతో కీలకపాత్ర పోషించి కోట్లాది ప్రజల గొంతుకై నిలిచారని కొనియాడారు.ఆయన రాసిన జయ జయహే తెలంగాణ గేయాన్ని రాష్ట్ర గీతంగా గత ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు.జన జాతరలో మనగీతమంటూ దద్దరిల్లిన తన కంఠంతో,తన రచనలతో స్వరాష్ట్ర సాధనలో జాగృతం చేయడంలో ఆయన చేసిన కృషి చిరస్థాయిగా ఉంటుందన్నారు.పల్లె నీకు వందనాలమ్మో అన్న ఆయన గొంతు మూగ పోవడం తెలంగాణ ప్రజలకు తీరని దుఃఖాన్ని మిగిల్చిందని ఆయన భౌతికంగా లేకపోయినా ఆయన రచనలు,కవిత్వాలు నిరంతరం ప్రజల నాలుకలలో మెలుగుతూనే ఉంటాయని తెలిపారు.ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.అందెశ్రీ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరారు.

# బిటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అయినవిల్లి : మండలంలోని నల్లచెరువు గ్రామంలో నాబార్డ్ నిధులు రూ.65 లక్షలతో నిర్మించే బిటి రోడ్డుకు ఎంఎల్ఏ గిడ్డి సత్యనారాయణ శంకుస్థాపన చేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నల్లచెరువు గ్రామ ప్రజలు బిటి రోడ్డును నిర్మించాలని కోరారని, వారి కోరిక మేరకు నేడు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. త్వరలోనే రోడ్డు పనులు పూర్తి చేసి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తెస్తామన్నారు. గత 30 సంవత్సరాలుగా ఈ రహదారి సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఉపశమనంగా మారుతుందని, త్వరలోనే నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో డ్రెయినేజీ పనులను ఆధునికీకరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మంత్రి వాకిటి శ్రీహరి



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

హైదరాబాద్.కడసారి వీడ్కోలు పలకడానికి లాలగూడ ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియం వద్దకు భారీగా తరలి వచ్చిన ప్రజలు లాలగూడలోని ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియంలో ప్రముఖ కవి,రచయిత అందెశ్రీ పార్థివ దేహానికి మంత్రి వాకిటి శ్రీహరి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అందెశ్రీ అకాల మరణం తెలంగాణ సాహిత్య లోకానికి తీరని లోటని అన్నారు.అందెశ్రీ రచించిన రచనలు ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని నొక్కి చెప్తూ ప్రతీ ఒక్కరిలోనూ ఉద్యమ స్ఫూర్తి ని రగిలించిందని తెలిపారు.రాష్ట్రం సిద్ధించడంలో ఆయన పాత్ర కీలకమైందని గుర్తు చేశారు.అందే శ్రీ ఎప్పటికీ ప్రజల గుండెల్లో జీవించి ఉంటారన్నారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని,ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా లాలగూడ ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియంలో అభిమానులు కడసారి చూసేందుకు వీలుగా అక్కడ ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు.

## ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం తకెళ్ళపాడు గ్రామంలో వింత



**ఎన్ ఆర్ ఆర్ జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 10**

ముత్యాల రజిత రమేశ్ మిరపతోట లో మిరపచెట్టు కు వంకాయలు, టమాటాలు కాసినవి... గ్రామం లోని ప్రజలు చూట్టు ప్రక్కల గ్రామాల వారు తండోప తండాలు గా వచ్చి వారు ఈ వింత విషయాన్ని తెలుసుకొని వచ్చి చూసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు..

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**భద్రాచలం నివాస్ న్యూస్ నవంబర్ 10**

భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు . నియోజకవర్గ ప్రజలు అనారోగ్యంతో ప్రైవేటు హాస్పిటల్ నందు చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్కు అప్లై చేసిన వారికి చెక్కులు రావడం జరిగింది.

అట్టి చెక్కుల వివరాలు

1. చల్లపల్లి శ్రీ వంశీ, దుమ్ముగూడెం మండలం, 60,000రూ,,లు

చెక్కులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారికి చేతుల మీదగా సంబంధితులకు అందజేయడం జరిగింది.

నిత్యం ప్రజలకు సేవ చేస్తున్న భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారికి చెక్కులు అందజేసిన సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్ఎం సీతమ్మ మరియు మండలం నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కల్లాలను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ కళ్యాణ్

**ములుగు నివాస్ న్యూస్**

నవంబర్ 10 సోమవారంరోజు తాడ్వాయి మండలం కాటాపూర్ గ్రామంలో ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి మహిళా సమాఖ్య వడ్ల కల్లాల ప్రారంభం. సోమవారంరోజు మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, మండల అధ్యక్షులు దేవేందర్ ముదిరాజ్ సూచనల మేరకు తాడ్వాయి మండలం కాటాపూర్, గంగారం గ్రామాల్లో సీతారామ, చైతన్య మహిళా సమాఖ్య వడ్ల కల్లాలు ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి ప్రారంభించారు... ఈ కార్యక్రమంలో చైర్మన్ కళ్యాణి మాట్లాడుతు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల పక్షాన, మహిళల పక్షాన పనిచేస్తుందని, రైతులు పండించిన ధాన్యం దళారుల చేతుల్లోకి వెళ్లకుండా ముందుగానే దాదాపు ములుగు జిల్లాలో 63 కల్లాలు ఏర్పాటు



చేయడం జరిగింది అన్నారు... రైతులు నాణ్యమైన ధాన్యం నేరుగా ప్రభుత్వ కల్లాల్లోకి తీసుకొని రావాలని అన్నారు..రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ సరఫరా, రైతు భరోసా, సన్నవడ్లకు 500 రూపాయలు చెల్లిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్. మహిళకు వడ్డీలేని రుణాలు అందిస్తుందన్నారు, ఈ కార్యక్రమం లో ఏపీఎం సార్, కాంగ్రెస్ కార్యకర్తలు నర్సింహా స్వామి,మల్లూరు ఆలయ డైరెక్టర్ పల్నాటి సత్యం,పులి నర్సయ్య, రాములు, రవి,వీరబాబు పాల్గొన్నారు.

## జి 20 ఆర్థిక అసమానతలు తీవ్రతరం

### పాతికేళ్లలో 2,655 రెట్లు పెరిగిన కుబేరుల సంపద - నయా ఉదార విధానాలే ప్రధాన కారణం

### ఉపాధి కల్పనకు, ప్రభుత్వ సేవలకు ప్రాధాన్యత ఇవ్వాలన్న నిపుణులు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 10**

న్యూఢిల్లీ/జోహన్స్‌బర్గ్ : మన దేశంలోని 40 శాతం సంపద జనాభాలో ఒక్క శాతంగా వున్న కుబేరుల దగ్గర పోగైంది. గత 25 (2000–2024 మధ్య) సంవత్సరాల్లో సృష్టించిన దేశ సంపదలో 62 శాతం సంపదను వీరు స్వాధీనం చేసుకున్నారని జి 20 తాజా నివేదిక తెలిపింది. ఈ నెల 22, 23 తేదీలలో దక్షిణాఫ్రికా రాజధాని జోహన్స్‌బర్గ్‌లో నిర్వహించనున్న జి 20 శిఖరాగ్ర సమావేశం సందర్భంగా ఈ నివేదిక రూపొందించారు. ఈ సమావేశాలకు హాజరుకానని ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే.

ఈ కాలంలో అట్టడుగున్న వున్న 50 శాతం జనాభా సంపదతో పోలిస్తే ఒక్క శాతంగా వున్న కుబేరుల సంపద 2,655 రెట్లు పెరిగిందని ఈ నివేదిక ప్రకటించింది. దేశంలో 25 సంవత్సరాల క్రితం తొమ్మిది మంది బిలీయనీర్లుండగా ప్రస్తుతం 350కి పెరిగారు. ఈ ధోరణి ప్రపంచవ్యాప్తంగా పెరిగిందని ఈ నివేదిక రూపొందించిన నిపుణులు ప్రకటించారు. అర్థశాస్త్ర నోబెల్ బహుమతి గ్రహిత ప్రొఫెసర్ జోసెఫ్ ఇ. స్టిగ్లిట్జ్, డాక్టర్ అడ్రియానా అబ్దేనూర్ (బ్రెజిల్), విన్నీ బ్యానిమా (ఉగాండా), ప్రొఫెసర్ జయతి ఘోష్ (భారత్), ప్రొఫెసర్ ఇమ్రాన్ వలోడియా, మరియు డాక్టర్ వాంగా జెంబే–మ్యాబిలే (దక్షిణాఫ్రికా) బృందం పెరుగుతున్న ఆర్థిక అసమాతనలను, వాటికి మూలమైన కారణాలను విశ్లేషించింది.

తీవ్రతరమవుతున్న ఆర్థిక అసమానతలు.. సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో తీవ్ర దుష్ప్రభావాలను కలిగిస్తున్నాయని వీటని నివారించడం నేడు ప్రపంచం ముందు వున్న అతిపెద్ద సమస్య అని స్టిగ్లిట్జ్ స్పష్టం చేశారు. ప్రపంచంలో 90 శాతం జనాభా నివసిస్తున్న 83 దేశాల్లో ఆర్థిక అసమానతలు తీవ్రస్థాయికి చేరాయి. గత ఇరవై సంవత్సరాల్లో అనేక దేశాల్లో ప్రైవేట్ సంపద భారీగా పెరుగుతుంటే, సంపన్న దేశాలతో సహా ఆనేక దేశాల ప్రభుత్వాలు మాత్రం అప్పుల ఊబిలో కూరుకపోతున్నాయని ఈ నివేదిక తెలిపింది. 1980 నాటి ధరల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వ సంపద 48 ట్రిలియన్ డాలర్లు వుంటే 2024 నాటికి 50 ట్రిలయన్ డాలర్లకు మాత్రమే పెరిగిందని, ఇదే కాలంలో ప్రైవేట్ సంపద 80 ట్రిలియన్‌ల నుండి 500 ట్రిలియన్లకు పెరిగిందని ఈ నివేదిక గణాంకాలతో ప్రకటించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు ప్రకటిస్తున్న తలసరి ఆదాయ లెక్కలు వాస్తవాన్ని తిరకాసు చేసి చూపుతున్నాయి. నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా వున్న మన దేశం ప్రపంచ మానవాభివృద్ధిలో 193 దేశాల్లో 130వ దేశంగా, ఆకలి సూచిలో 131వ దేశంగా అట్టడుగున వుంది.

అసమానతల తీవ్రతరానికి ప్రధాన కారణం నయా ఉదారవాద ఆర్థిక విధానాలేనని ఈ నివేదిక తేల్చింది. ఈ విధానాల వల్ల 2000– 2024 మధ్య ధనవంతుల ఆదాయం సగటున 1,91,000 డాలర్లు పెరిగింది. ఇదే సమయంలో పేదల ఆదాయం మాత్రం గణనీయంగా తగ్గింది. పెరుగుతున్న ఆర్థిక అసమానతలు ప్రజల జీవన విధానం మీద తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. వ్యవసాయరంగం తీవ్ర సంక్షోభంలో వుంది. చాలా దేశాలలో యువత జీవిత అవకాశాలు తల్లితండ్రుల ఆదాయం మీద ఆధారపడి వున్నాయని, అందువల్ల వారు సరైన విద్య, ఉపాధి,



వైద్యం, సామాజిక సౌకర్యాలను పొందడం లేదని ఈ నివేదిక తెలిపింది. చౌకగా శ్రామికుల శ్రమను దోచుకోవడం, కార్మిక చట్టాలను సవరించడం, పనిగంటలు పెంచడం, గతంలో వున్న చట్టబద్ధ హక్కులను, రిటైర్మెంట్ సదుపాయాలను రద్దు చేయడంలాంటి విధానాలు అనేక దేశాల్లో అమలవుతున్నాయి. జాతీయ ఆదాయంలో పెట్టుబడి, శ్రామిక వాటా నిష్పత్తిలో తీవ్రమైన వ్యత్యాసం వచ్చిందని, 1980లో 75 శాతం వున్న శ్రామిక వాటా 2024 నాటికి 29 శాతానికి పడిపోయిందని తేల్చారు. దీంతో అత్యధిక ప్రజల ఆదాయం తగ్గిపోయి వారు కొనుగోలు శక్తిని తగ్గించింది.

ఈ స్థితికి కారణమైన గుత్తాధిపత్య కార్పొరేట్ కంపెనీలు మాత్రం తయారీ రంగం నుండి తప్పుకుని సేవారంగం, రియల్ ఎస్టేట్, హౌటల్, రిటైల్ లాంటి రంగాల్లోకి బదిలీ అయ్యారు. కరోనా తర్వాత ఈ ధోరణి మరింత తీవ్రమైంది. 134 దేశాల్లోని 70,000 కంపెనీలు 1980 నాటికి మొత్తం అమ్మకాల్లో 15 శాతం వాటాను కలిగివుంటే, 2016 నాటికి 60శాతానికి పైగా ఆక్రమించేశాయి. ఈ పరిణామం ఆయా దేశాల్లోని చిన్న, మధ్యతరహా వ్యాపారుల ఉపాధిని దెబ్బతీసాయి. ఈ కంపెనీలు జాతీయ ప్రభుత్వాల మీద వివిధ రూపాల్లో ఒత్తిళ్లు తెచ్చి అనేక రాయితీలు పొందుతున్నాయి. సుంకాల చట్టాలను సరళీకరించడం, ప్రభుత్వసంస్థలను కారుచౌకగా కొనుగోలు చేయడం, సహజ వనరులను కొల్లగొట్టడం ఈ కాలంలో పెరిగింది. కొత్త సాంకేతికతలను ఉపయోగించుకుని నైపుణ్యం కలిగిన కార్మికుల బేరసారాల శక్తిని తగ్గించివేసి వారి వేతనాలను తగ్గించడం లేదా పెంచకపోవడం జరుగుతుంది. పెరుగుతున్న ఆర్థిక అసమానతలు ప్రజాస్వామ్యానికి తీవ్ర ముప్పుగా మారుతున్నాయని ఈ నివేదిక హెచ్చరించింది. ఎన్నికల్లో, ప్రభుత్వ ఏర్పాట్లలో సంపన్నుల బలం పెరుగుతుంది. ప్రజలకు అందాల్సిన సేవలను, సంక్షేమ పథకాలను కోతకోస్తూ, ధనవంతులు, కార్పొరేట్ కంపెనీలు అనేక రాయితీలను పొందుతున్నారని తెలిపింది.

ఈ పరిస్థితుల నుండి బయటపడేందుకు సంపన్నులపై సంపద పన్ను వేయడం, ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేసుకోవడం, ఉద్యోగ అవకాశాలను పెంచే చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించడం, విద్య, వైద్యం, సామాజిక సేవలను ప్రభుత్వాలు నిర్వహించాలని ఈ నివేదిక సూచించింది.

## ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలి

### కార్తీక సోమవారం పురస్కరించుకొని శివాలయంలో లక్ష బిల్వార్చన నిర్వహించిన ఎమ్మెల్యే జిఎంఆర్





**పటాన్చెరు నివాస్ న్యూస్ నవంబర్ 10**

ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. కార్తీక మాసం పురస్కరించుకొని సోమవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జెపి కాలనీ శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో ఏర్పాటు చేసిన లక్ష బిల్వార్చన కార్యక్రమానికి ఎమ్మెల్యే జి.ఎన్.ఆర్ హాజరయ్యారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. శివయ్య కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు సూర్య ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరబోతోంది.

**మంచిర్యాల జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 10**

సికింద్రాబాద్%–%బల్లార్షా రైలు మార్గంలో, కాజీపేట వైపు ఎలక్ట్రిక్ పోల్ నంబర్ 261/12 వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జ (ఎఫ్ ఓ బి) ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేశారు. ప్రజల ఈ అభ్యర్థనను గుర్తించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ వెంటనే స్పందించి రైల్వే అధికారిణి అశ్విని వైష్ణవ్ కి మరియు దక్షిణ మధ్య రైల్వే జిఎం కి లేఖ పంపారు. దీని మేరకు రైల్వే శాఖ అధికారులు లొకేషన్‌ను పరిశీలించి, ఆ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి అనుమతి (సాంక్షన్) మంజూరు చేశారు. ఈ ఎఫ్ఓబీ నిర్మాణం పూర్తయితే హమాలివాడ, సూర్యనగర్, తిలక్‌నగర్, రాజీవ్‌నగర్, గోపాలవాడ, సప్తగిరి కాలనీ, అశోక్ రోడ్డు, వేముల బస్తీ, దొరగారి పల్లె ప్రాంత ప్రజలకు రాకపోకలు ఎంతో సులభతరం కానున్నాయి. ఈ పనులు వచ్చే ఏడాది డిసెంబర్ లోపే పూర్తవుతాయని ఎంపీ తెలిపారు. ప్రజల భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని తీసుకున్న ఈ నిర్ణయం మంచిర్యాల పట్టణ అభివృద్ధికి మరో ముందడుగు అవుతుందని అన్నారు. “ఈ ప్రాజెక్టు త్వరగా పూర్తై ప్రజలకు ఉపయోగపడాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాం. జై హింద్ అని ఎంపీ గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు.– పెద్దపల్లి ఎంపీ కార్యాలయం



## విద్యార్థులను చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. ఉపాధ్యక్షుడు.పిఈటి. బి.గోపాలం

నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్ష కార్యదర్శులు పంకజ్ సింగ్, మహేందర్ పాల్ సింగ్ ఆదేశాల మేరకు ,తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి. మల్లారెడ్డి, బి. విజయకాంతరావు ఆధ్వర్యంలో ఈ నెల 1 నుండి 2 తేదీలలో యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ లో జరిగిన 10 వ, రాష్ట్రస్థాయి రోడ్డు స్పీడ్ సైకిలింగ్ పోటీలలో 28 జిల్లాల నుండి 456 మంది బాలబాలికలు పాల్గొనగా, అందులో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుండి 72 మంది బాలబాలికలు విశ్రాంత పీఈటి బి.గోపాలం పాల్గొన్నారు . వనపర్తి జిల్లా కొత్తకోట సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థిణులు15 మంది , వనపర్తి జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఇంచార్జ్ కోచ్ బి. గోపాలం ఆధ్వర్యంలో, ఆర్డినరీ సైకిళ్లతో పాల్గొని, ప్రతిభనుకనపరిచి ప్రశంసా పత్రాలు, మెడల్స్ పొందినట్లు ప్రిన్సిపాల్ మాధవి సంతోషాన్ని వ్యక్తపరుస్తూ తెలిపారు. కోచ్ బి. గోపాలం మాట్లాడుతూ చాలామంది 10 లక్షల విలువ చేసే రేసింగ్ సైకిల్ తో పాల్గొన్నారని, మన వారు కేవలము మామూలు సైకిళ్లతో పోటీపడ్డారు. ,అయినప్పటికీ రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన సైకిలింగ్ రైడర్స్:–14 సంవత్సరాల లోపు బాలికలు:–చింటూ 4వ స్థానం 16 సంవత్సరాలలోపు బాలికలు:–ఎస్. నందిని. 7వ స్థానం. టీ. పావని. ఆరవ స్థానం. అఖిల 11 వ స్థానం. బిందు తొమ్మిదవ వస్తానం. టీ. అక్షయ. 10 వస్తానం. సి. ఇందు. 13వ స్థానం. జి. మాధురి 8వ స్థానం. అనూష. 12వ స్థానం కే. నందిని. 5 వ స్థానం 18 సంవత్సరాల లోపు బాలికలు:– టీ. కీర్తన నాలుగో స్థానం. ఎం. పూజ. 7వ స్థానం శ్రీలక్ష్మి. తొమ్మిదవ స్థానం బిందు. ఆరో స్థానం. ఐశ్వర్య ఎనిమిదో స్థానం ఈ సైకిలింగ్ రైడర్స్ ను ఈ



నెల 10న పాఠశాలలో ప్రిన్సిపల్ మాధవి ,కోచ్ బి. గోపాలం ఘనంగా సన్మానించి, అభినందించి సర్టిఫికెట్స్, మెడల్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా బి.గోపాలం మాట్లాడుతూ విద్యార్థినులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, సమాజంలో గౌరవం ఉంటుందని, రెండు శాతం స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు లభిస్తాయని ఆయన తెలుపుతూ, జాతీయస్థాయి క్రీడల్లో రాణించాలని, క్రీడలకు పూర్తి సహకారం అందిస్తానని ఆయన తెలిపారు. జిల్లా సైక్లింగ్ ఇంచార్జ ,కోచ్ బి.గోపాలం ప్రిన్సిపల్ మాధవిని, పిడి స్వప్నను, పీఈటి దివ్యభారతిని ఘనంగా సన్మానించి అభినందించారు వారు బి.గోపాలముకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థినులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

నవంబర్ 10 తెలంగాణ తెలంగాణలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మంగళవారం ఉదయం ప్రారంభమయ్యే పోలింగ్ సజావుగా సాగడానికి ఎన్నికల సంఘం సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసింది.బి యూసఫ్‌గూడలోని డీఆర్‌సీ సెంటర్‌లో ఈసీ అధికారులు ఎన్నికల సిబ్బందికి ఈవీఎంలు, పోలింగ్ కేంద్రాల వివరాలు కేటాయించారు. సాయంత్రానికి మొత్తం సిబ్బంది తమ తమ కేంద్రాలకు చేరుకోనున్నారు. జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ ఏర్పాట్లను వ్యక్తిగతంగా పరిశీలించి, భద్రతా చర్యలను సమీక్షించారు. పోలింగ్ రోజున డ్రోన్ల



సాయంతో సెక్యూరిటీ మానిటరింగ్ చేపడతామని వెల్లడించారు. ఒక్కో అభ్యర్థికి ఒక్కో పోలింగ్ ఏజెంట్ పాస్ మాత్రమే జారీ చేసినట్లు తెలిపారు. చాలా ప్రాముఖ్యమైన ఈ ఉప ఎన్నికకు సంబంధించి ప్రతి చర్యను జాగ్రత్తగా అమలు చేయనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు.బి

# మక్తల్.లో జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలు ప్రారంభం



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ మండల కేంద్రంలో. మినీ స్టేడియం మైదానంలో సోమవారం ఎసీఎఫ్ జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలను జిల్లా క్రీడల శాఖ అధికారి డీవైఎస్ఓ. వెంకటేష్ ప్రారంభించారు. 14 నుంచి 17 సంవత్సరాల లోపు బాలబాలికలకు ఈ క్రీడలు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా నుంచి సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారని, విజేతలను ఉమ్మడి పాలమూరు జిల్లాకు ఎంపిక చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నవంబర్ 14న పాల్వంచలో బాలికల అథ్లెటిక్స్ పోటీలు



**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సౌజన్యంతో ఈ నెల 14న పాల్వంచ శ్రీనివాస్ కాలనీ స్టేడియంలో జిల్లా స్థాయి బాలికల అథ్లెటిక్స్ పోటీలు జరుగనున్నాయి. విజేతలకు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేయబడతాయి. 14, 16 సంవత్సరాల లోపు బాలికలకు వివిధ విభాగాల్లో పోటీలు ఉంటాయి. పాల్గొనదలచిన వారు ఉదయం 8 గంటలకు కోచ్ నాగేందర్ కు రిపోర్ట్ చేయాలనీ అన్నారు 9963659598

# దేశ రాజధాని ఢిల్లీలో భారీ పేలుడు



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 10**

ఎర్రకోట దగ్గరలోని మెట్రో పార్కింగ్‌లో పేలుడు. ఐదు కార్లు పూర్తిగా ధ్వంసం. ఇద్దరికి గాయాలు. గేట్ నెం1 దగ్గర పార్కింగ్ చేసిన కారులో పేలుడు. స్పాట్ కు చేరుకున్న ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు. విచారణ చేపట్టిన పోలీస్ అధికారులు...

# మిడ్డే మీల్స్ ప్రయివేటీకరణ ఆపాలి

అమలాపురం : జిల్లాలోని అమలాపురం, ఆలమూరులలో సెంటర్ కిచెన్ పేరుతో మధ్యాహ్న భోజన పథకం ప్రయివేటీకరణ ఆపాలని మధ్యాహ్న భోజన పథక కార్మిక సంఘం డిమాండ్ చేసింది. సోమవారం యూనియన్ నాయకులు కలెక్టరేట్‌లో జరిగిన పిజిఆర్ఎస్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.నాగవరలక్ష్మి మాట్లాడుతూ 22 సంవత్సరాల నుంచి అనేక ఇబ్బందులు పడుతూ మధ్యాహ్న భోజన పథక కార్మికులు పిల్లలకు వేడివేడిగా వండి వడ్డిస్తున్నారని అన్నారు. ఇప్పుడు సెంటర్ కిచెన్ పేరుతో వారి పొట్ట కొట్టొద్దని కోరారు. సెంటర్ కిచెన్ పేరుతో ఒక మండలంలో స్కూళ్లు అన్నింటికీ ఒకచోట నుంచి వండి పంపించడం వల్ల పిల్లలు ఆరోగ్య సమస్యలకు గురవుతారని అన్నారు.

# ఒక్కరోజే మూడు ఆలయాలకు అంబానీ భారీ విరాళాలు తిరుమలకు రూ.100 కోట్లు

**రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ భారీ విరాళాలు**
**తిరుమల అన్నప్రసాదం ట్రస్టుకు రూ. 100 కోట్ల విరాళం**
**2 లక్షల మందికి అన్నప్రసాదం అందించేలా కొత్త వంటశాల**
**రాజస్థాన్‌లోని నాథ్‌ద్వారాకు రూ. 50 కోట్లకు పైగా విరాళం**
**కేరళలోని గురువాయూర్ ఆస్పత్రికి తొలి విడతగా రూ. 15 కోట్లు**



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 10**

ప్రముఖ పారిశ్రామికవేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేశ్ అంబానీ తన దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. ఆదివారం ఒక్కరోజే మూడు ప్రముఖ ఆలయాలను సందర్శించి, ప్రజాసేవ కార్యక్రమాల కోసం భారీ విరాళాలు ప్రకటించారు. తిరుమల, కేరళలోని గురువాయూర్, రాజస్థాన్‌లోని నాథ్‌ద్వారా ఆలయాలకు ఆయన రూ. 165 కోట్లకు పైగా విరాళాలను ప్రకటించి వార్తల్లో నిలిచారు.

వివరాల్లోకి వెళితే... ఆదివారం వేకువజామున సుప్రభాత సేవ అనంతరం ముఖేశ్ అంబానీ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తిరుమలలో నిత్యం 2 లక్షల మందికి అన్నప్రసాదాలు తయారు చేసేందుకు వీలుగా, అత్యాధునిక సౌకర్యాలతో కూడిన కొత్త శాటిలైట్ కిచెన్ (వంటశాల) నిర్మాణానికి రూ. 100 కోట్లు విరాళంగా ప్రకటించారు. ఈ కొత్త వంటశాలను అన్నప్రసాదం ట్రస్టుకు అంకితం చేస్తున్నామని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో ఈ పవిత్ర కార్యక్రమంలో భాగస్వాములు కావడం తమకు లభించిన మహాభాగ్యమని రిలయన్స్ సంస్థ ఒక ప్రకటనలో పేర్కొంది.

అనంతరం ఆయన రాజస్థాన్‌లోని నాథ్‌ద్వారా ఆలయాన్ని సందర్శించారు. అక్కడ భక్తుల సౌకర్యార్థం యాత్రికుల సముదాయాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. రానున్న మూడేళ్లలో పూర్తికానున్న ఈ ప్రాజెక్టు కోసం రూ. 50 కోట్లకు పైగా ఖర్చు చేయనున్నట్లు ప్రకటించారు. ఇందులో భాగంగా తొలి విడతగా రూ. 15 కోట్లను విరాళంగా అందజేశారు.

అలాగే కేరళలోని గురువాయూర్ శ్రీకృష్ణ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ దేవస్థానం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణానికి తనవంతు సహాయం ప్రకటించారు. తొలి విడతగా రూ. 15 కోట్ల చెక్కును ఆలయ అధికారులకు అందజేశారు. ఒకే రోజు మూడు ఆలయాల్లో అన్నదానం, వసతి, వైద్యం వంటి సేవా కార్యక్రమాలకు అంబానీ భారీగా విరాళాలు ఇవ్వడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# హైదరాబాద్‌లో భారీ ఉగ్రకుట్ర భగ్నం.. ఇంట్లోనే సైనైడ్ కన్నా ప్రమాదకర రసాయనం తయారీ!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 10**

హైదరాబాద్ కేంద్రంగా ఐసిస్ ఉగ్రకుట్ర బట్టబయలు ఇంట్లోనే రైసిన్ అనే విష రసాయనం తయారు చేసిన డాక్టర్ హైదరాబాద్ వైద్యుడి సహా ముగ్గురిని అరెస్ట్ చేసిన గుజరాత్ ఏటీఎస్ దేశంలో భారీ విధ్వంసం సృష్టించేందుకు నిందితుల ప్లాన్ ఒంటరితనంతో ఐసిస్ వైపు ఆకర్షితుడైన మొహియుద్దీన్ నగరంలో అప్రమత్తమైన పోలీసులు, స్థానిక సంబంధాలపై ఆరా మొహియుద్దీన్ అరెస్ట్‌తో హైదరాబాద్ పోలీసులు అప్రమత్తమయ్యారు. గుజరాత్ పోలీసుల నుంచి సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు, సోమవారం అతడి నివాసంలో తనిఖీలు చేపట్టే అవకాశం ఉంది. నగరంలో మొహియుద్దీన్‌కు ఎవరెవరితో సంబంధాలున్నాయనే కోణంలో ఆరా తీస్తున్నారు. ఇటీవల విజయనగరం, లాలాగూడ ప్రాంతాల్లో ఉగ్ర లింకులు బయటపడిన నేపథ్యంలో, తాజా ఘటనతో రాజధాని మరోసారి ఉలిక్కిపడింది.

# పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి : కిన్నెరసాని గురుకుల ప్రిన్సిపాల్ శ్యామ్ కుమార్



**నివాస్ న్యూస్ పాల్వంచ**

ప్రకృతి పర్యావరణ పరిరక్షణలో భాగంగా యంగ్ ఇండియన్ జాతీయ సేవ పురస్కారం అందుకున్న ఏటిఈసి బాలునాయక్ మంగళవారం నాడు స్థానిక గురుకుల పాఠశాల కిన్నెరసాన్ని ప్రిన్సిపాల్ శ్యామ్ కుమార్ ను కలిసి కొన్ని ఎయిర్ ఫిల్టర్ మొక్కలను అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆయనను అభినందించారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం వాతావరణ కాలుష్యం నివారించడం కోసం మొక్కలు నాటాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# బీహార్ దంగల్: రేపే ( నవంబర్ 11 ) తుదివిడత పోలింగ్.. 20 జిల్లాల్లోని 122 సెగ్మెంట్లలో ఓటింగ్

**బరిలో 1,302 మంది అభ్యర్థులు**
**ఓటు హక్కు వినియోగించుకోనున్న 3.7 కోట్ల మంది**
**ఢిల్లీ: బీహార్ తుది దశ పోలింగ్ రేపు ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5 గంటలకు ముగుస్తుంది.**




**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 10**

హోరా హోరీగా సాగిన ఎన్నికల ప్రచారం నిన్నటితో ముగిసింది. ఎన్డీఏ, మహాఘట్ బంధన్ హోరా హోరీగా తలపడుతున్న ఈ రాష్ట్రంలో ఎవరు అధికారంలోకి వస్తారనేది ఉత్కంఠగా మారింది. మొత్తం 243 స్థానాలకు గాను 20 జిల్లాల పరిధిలోని 122 సెగ్మెంట్లకు రేపు పోలింగ్ జరగనుంది. మొత్తం 1302 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. 3.7 కోట్ల మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ నెల 14న 243 నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల ఓట్లను లెక్కించి విజేతలను ప్రకటిస్తారు. మేజిక్ ఫిగర్ సాధించిన పార్టీ ప్రభుత్వంలో కొలువుదీరుతుంది. రేపటి ఎన్నికల కోసం రాష్ట్రవ్యాప్తంగా 500కు పైగా సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్ కంపెనీలు (సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, ఐటిబీపీ, ఎస్ఎస్‌బీ) మోహరించాయి. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ సదుపాయం కల్పించారు. పోలింగ్ రూమ్‌లోకి మొబైల్ ఫోన్లు అనుమతించరని అధికారులు హెచ్చరించారు.

# ఈరోజు సింగరేణి స్విమ్మింగ్ పూల్ లో అండర్ 14 మరియు 17 బాల బాలికలకు జరిగిన స్విమ్మింగ్ పోటీలను ఎస్ జి ఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి లావుడియా జైపాల్ ఆధ్వర్యంలో





**భూపాలపల్లి జిల్లా నవంబర్ 10 న్యూస్**

సింగరేణి స్విమ్మింగ్ పూల్ లో అండర్ 14 మరియు 17 బాల బాలికలకు జరిగిన సిమ్మింగ్ పోటీలను ఎస్ జి ఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి లావుడియా జయపాల్ అధ్యక్షత న నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా స్థానిక కిరణ్ మరియు సింగరేణి స్పోర్ట్స్ ఆఫీసర్ పర్ష శ్రీనివాస, అధ్యక్షులు శిరంగి రమేష్ పాల్గొన్నారు. ఈ పోటీలలో 6 జిల్లాల నుండి సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు .ఇందులో ఎంపిక ఐన క్రీడాకారులు పెద్దపల్లిలో అండర్ 14 విభాగంలో మరియు హైదరాబాద్ లోఅండర్ 17 విభాగంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారు అని ఎస్ జి ఎఫ్ సెక్రటరీ లావుడియా జయపాల్, తెలియచేసారు. ఈ పోటీలలో పిడి లు టి. రాజయ్య , మమత సురేష్ సాంబమూర్తి, శ్రీకోటి ,అన్వర్ పాషా స్విమ్మింగ్ కోచ్ పాక శ్రీనివాస్, మదన్ జల్ది రమేష్ పాల్గొన్నారు

# మహిళ సంఘాల భూమిని కాపాడాలని హనుమకొండ కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా

**భూ కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**







**హనుమకొండ జిల్లా నవంబర్ 10 న్యూస్**

హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం మునిగిపల్లె గ్రామ గ్రామైక్య డ్వాక్రా సభ్యులకు భూములను రక్షించాలని ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ నాయక్ మునిపల్లె గ్రామ అధ్యక్షులు నదునూరి కిషన్ మాట్లాడుతూ.. 2004వ సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వము చింతగట్టు రెవెన్యూ గ్రామ శివారు సర్వేనెంబర్ 120 B మరియు 120 C/1 లలో 12 ఎకరాల 30 గుంటల భూమిని కేటాయించడం జరిగింది అప్పటి ఎంఆర్ఓ సర్వే చేసి హద్దులు వేయడం జరిగింది అదేవిధంగా డి ఆర్ డి ఏ ద్వారా మోటరు కరెంటు పోల్స్ వేసి ఆ భూమిలో ఉన్న చెట్లను కొట్టివేసి చదును చేసుకుని పంటలు పండిస్తూ గత 20 సంవత్సరాల నుండి కాస్తులో ఉంటున్నాము గత పది రోజుల క్రితం చింతగట్టుకు చెందిన నద్దునూరి నాగరాజు మా భూమిలో ఉన్నటువంటి మోటారు కరెంటు స్తంభం ధ్వసం చేయడం జరిగింది భూమి చుట్టూ ఫంక్షనింగ్ చేసి అందులో ఉన్నటువంటి మట్టిని అమ్ముకుంటున్నారు మహిళా సంఘాలకు కేటాయించిన భూమిని కబ్జాకు పాల్పడుతున్న నాగరాజు పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని మహిళా సంఘాల సభ్యులకు పట్టా పాస్ బుక్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో మహిళ సంఘాల సభ్యులు నదునూరి సరోజన స్వప్న సులోచన ఐలమ్మ స్వరూప సంధ్య యమునా సంఘాల సభ్యులు పాల్గొన్నారు